

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 3 ఫిబ్రవరి 2026



## యూరియా సరఫరాలో...

# చేతులెత్తేస్తున్న అధికారులు

**తినేస్తున్న రైతులు.. అధికారుల గగ్గోలు**

**డీలర్లను పట్టించుకోని అధికారులు**



**ఇష్టారాజ్యంగా విక్రయాలు**

**రూ.400 నుంచి 450**

**చోద్యం చూస్తున్న అధికారులు**

**గూడూరు, మేజర్‌న్యూస్:** రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించ డంలో నిర్లక్ష్యం.. వారికి కావల్సిన ఎరువులు పురుగు మందులు సరఫరాలో నిర్లక్ష్యం వెరసి దళారులు నిలువునా దోచుకుంటున్నా అధికారులు చోద్యం చూస్తూ రైతులదే తప్పన్నట్లు వ్యవహరిస్తు న్నారు. రబీ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి వ్యవసాయాధి కారులు తమ పరిధిలో సాగు విస్తీర్ణం నుంచి రైతుల పరిధిలో భూముల సాగు వివరాల వరకు అన్నీ అవకతవకలే. మధ్యలో ఇ-క్రాప్ ప్రామాణికం అంటూ సతాయింపులు అసలు రైతుకు కావల్సిన ఎరువులు పురుగు మందులు సక్రమంగా సరఫరా చేయక పోవడమే కాకుండా సరైన నిఘా కూడ లేక పోవడంతో రైతులు నిండామునుగుతున్నారు. రబీసీజన్ ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ రైతులకు కావల్సిన ఎరువులు అందివ్వడంలో విఫలమయ్యారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వార ఆర్‌ఎస్‌కెలకు సరఫరా చేసి రైతులకు అందించేందుకు నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు యధావిధిగా డీలర్లు వ్యవస్థ కూడ ఎరువులు పురుగు మందుల దుకాణాలు నిర్వహిస్తూ రైతులకు అందుబాటులో తీసుకోవచ్చని ఆశించారు. మార్క్‌ఫెడ్ నేరుగా పరిశ్రమల నుంచి కొనుగోలు చేసి ఆర్‌ఎస్‌కెలకు సరఫరా చేస్తుంది. అదేవిధంగా కంపెనీలు డీలర్లతో తమకున్న ఒప్పందాల మేరకు వాళ్లకు సరఫరా చేస్తుంటారు. అయితే రెండు వ్యవస్థలు రైతులను నట్టేట ముంచి దళారుల అక్రమాలకు పాల్పడుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఆర్‌ఎస్‌కెల ద్వార రైతులకు కావల్సిన యూరియా సరఫరాలో విఫలమైన వ్యవసాయశాఖ మార్క్‌ఫెడ్‌లు ఎక్కువ ఇచ్చేశాం రైతులు ఇష్టారాజ్యంగా వాడే(తినే)స్తున్నారు అంటూ ఆరోపిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో డీలర్ల దగ్గర కొనుగోలు చేసుకోండి అంటూ ఉచిత సలహాలు ఇస్తున్నారు. బహిరంగమార్కెట్‌లో డీలర్లు ఇష్టారాజ్యంగా విక్రయాలుచేస్తున్నా పర్యవేక్షణ చేయాల్సిన వ్యవసాయశాఖ అధికారులు నెల మామూళ్లకు అలవాటు పడి

మిగతా 2లో

## అర్జీదారుల సమస్యలపై సకాలంలో అధికారులు పరిష్కారం చూపాలి

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 644అర్జీలు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక



(పిజిఆర్ఎస్)కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. పీజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీజిఆర్ఎస్‌లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యంవహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్‌మాండ్‌లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన

మిగతా 2లో

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:**
టిటిడి చైర్మన్ క్యాంపు కార్యాలయంలో సోమవారం టిటిడి చైర్మన్ బిఆర్.నాయుడుకి టీటీడీకి రూ.10 లక్షలు 51 వేలు విరాళాన్ని హైదరాబాద్‌కు చెందిన సాయిసిద్ధార్థ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ టీటీడీ అన్నదానం ట్రస్టు పథకానికి అందించారు.



## పీజీఆర్ఎస్‌కు 154 ఫిర్యాదులు

**ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి**

**దివ్యాంగులకు అర్హులైన వారికి పూర్తిగా పెన్షన్లు అందజేయడం జరుగుతుంది**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**
సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు 154 పిర్యాదులు అందాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గడువు ముగిసేలోగా అర్జీలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. క్షేత్రస్థాయి అధికారులతో నిత్యం మానిటర్ చేసుకుంటూ అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. కిపర్ఫామెన్స్ ఇండికేటర్స్‌పై వివిధ శాఖల హెచ్ఓడిలు ఈనెల 5వ తేదీ లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీకలెక్టర్ నరేంద్ర పాడెల్, డిఆర్ఓ మోహన్‌కుమార్, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, డిప్యూటీ కలెక్టర్ విజయ లక్ష్మి, నగిరి ఆర్డీఓ అనుపమ, చిత్తూరుఆర్‌డిఓ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల వివిధ ఫిర్యాదులను ఎస్పీ వ్యక్తిగతం గా విని, వాటిపై సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే చట్టపరమైన చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టంగా ఆదేశిస్తూ, వికలాంగులు, వృద్ధులు, మహిళల సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 105 ఫిర్యాదులు స్వీకరించబడినవి. వాటిని పరిష్కారం నిమిత్తం సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు. రవిమనోహరచారి (శాంతిభద్రతలు) శ్రీనివాసులు, సీఐలు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## సరదా.. సరదా.. సిగిరెట్లు..

2లో

# అసలు ధరకు దొరికితే ఒట్టు

**బడ్జెట్ ముందు నుండే బాదుడు... బ్లాక్‌లో సిగరెట్లు అమ్మకాలు**



## ఎస్సివి నాయుడుకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికను శ్రీకాళ హస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సివి నాయుడుకు దేవస్థానం అధికారులు సోమ వారం అందజేశారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ సూపర్డెంట్ నాగభూషణం యాదవ్ తదితర అధికారులు ఎస్సివి.నాయుడును కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలు అందజేశారు. అనంతరం వేద పండితులు ఎస్సివి నాయుడు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు బహుకరించారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలని, భక్తులకు సదుపాయాలు కల్పించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఎస్సివి నాయుడు సూచించారు. తమవంతు నిర్మాణాత్మ సహకారం అందిస్తామని మాజీ ఎమ్మెల్యే ఎస్సివి నాయుడు హామీ ఇచ్చారు.



## యునైటెడ్ నేషన్స్‌తో ఎన్ఎస్యుఐ ఎంఓయు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** సంస్కృత వేదాలలోని సాంకేతిక వైజ్ఞానిక అంశాలను వెలికితీసి భావిభారతానికి అందించాలనే ప్రధాన లక్ష్యంతో సోషల్ స్పేస్ ఇంటిగ్రేషన్ వేదాస్ అండ్ సాంస్క్రిట్ లిటరేచర్ అనే అంశాలపై యునైటెడ్ నేషన్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ అండ్ తెలంగాణ సంస్థతో జాతీయసంస్కృత వర్సిటీ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు సోమవారం వర్సిటీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ సంస్థ జనరల్ సెక్రటరీ ఎల్ జయరాములు ఒప్పందపు పత్రాలను జాతీయ సంస్థల విశ్వవిద్యాలయం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి అందజేశారు. ఇందులో భాగంగా స్పేస్ సోషల్ సైన్స్ ఇంటిగ్రేషన్ వేదాస్ అండ్ సాంస్క్రిట్ లిటరేచర్ అనే అంశం పైన వివిధ అంశాలకు సంబంధించి రీసెర్చ్ స్టేషన్స్, స్పేస్ సైన్స్ ప్రమోషన్, ఎడ్యుకేషనల్ ఔట్రీచ్, సెంటర్ ఆఫ్ ఏన్షియంట్ సైన్స్ వంటి విషయాల పైన పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. సంస్కృత వేదాలలోని సాంకేతిక వైజ్ఞానిక అంశాలను వెలికి తీసి నేటి ఆధునిక భావిభారతానికి అందించాలని లక్ష్యంతో ఎంఓయు చేసుకున్నట్లు వీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కే వెంకటనారాయణరావు, ఐక్యూసీ డైరెక్టర్ సతీష్, ఓఎస్డి హరి నారాయణ పాల్గొన్నారు.



## స్కూటర్ను ఢీకొన్న బొలెరో వాహనం

### డేటా ఆపరేటర్ అక్కడికక్కడే మృతి

**కార్వేటి నగరం: మేజర్‌న్యూస్:** మండలంలోని కోట హరిజనవాడ సమీపంలోని మలుపు వద్ద చిత్తూరు-పుత్తూరు జాతీయరహదారిపై బొలెరో వాహనం ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో డేటా ఆపరేటర్‌గా పనిచేస్తున్న వ్యక్తి అక్కడక్కడే మృతి చెందాడు. సోమవారం ఉదయం పల్లిపట్టునుండి పుత్తూరు వైపుగా ప్రయాణిస్తున్న బొలెరో వాహనం, పుత్తూరు నుండి కార్వేటి నగరానికి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో కార్వేటి నగరం మండలం చెందిన శంకర్ రెడ్డి ఇతను తిరుపతి రూరల్ పద్మావతిపురంలోని పంచాయతీ కార్యాలయంలో డేటాఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇతనికి భార్య ఉష, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రమాదం సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే విద్యాంజలి లక్ష్యం

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే విద్యాంజలి యొక్క ముఖ్యఉద్దేశమని చిత్తూరు ఏపీసి మద్దిపట్ల వెంకట రమణ తెలిపారు. విద్యాంజలి 2.0కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయిలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం జిల్లాపరిషత్ మీటింగ్‌హాల్ చిత్తూరులో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 31 మండలాల మండల విద్యాశాఖ అధికారులుబి2, ప్రతి మండలం నుంచి ఒక రిసోర్స్ పర్సన్, ఒక ఎస్ఎంసి చైర్పర్సన్, ఒక క్లస్టర్ హెడ్మాస్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సమగ్ర శిక్షాచిత్తూరు ఏపీసి మద్దిపట్ల వెంకటరమణ, జిల్లావిద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. విద్యార్థులు. రాష్ట్రస్థాయిలో శిక్షణపొందిన ఏఎంవో సుభాషిణి, సీఎంఓ మధుసూదన్‌నాయుడు, ఏఎస్ఓ నందకుమార్, పెనుమూరు మండల విద్యాశాఖ అధికారి భాస్కర్‌నాయుడు, నాగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కుమార్ శిక్షణ ఇచ్చారు. మండలస్థాయిలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం మండలంలోని ఇద్దరు ఎంఈఓలు, క్లస్టర్ హెచ్ఎంలు ఎస్జీఓలు, ఎస్ఎంసి చైర్‌పర్సన్స్, సిఆర్ఎంపిలకు ఫిబ్రవరి నాలుగవ తేదీ నిర్వహించబడునని తెలిపారు.





## ఆటోనగర్ ఏర్పాటు చేయండి... ఆర్డీఓకు వినతి పత్రం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మెకానిక్స్ అసోసియేషన్ యూనియన్ సభ్యులు సోమవారం సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయిని కలిసి ఆటోనగర్ ఏర్పాటు చేయవలసిందిగా వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గత50సంవత్సరాల నుంచి రోడ్డుపక్కన ఎటువంటి స్థిరమైన స్థలం లేక అనేక ఇబ్బందులు పడుతున్నాము. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని ఖచ్చితమైన హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమేష్, నజీర్, కాలేషా, చిరంజీవి, ఆలీ పాల్గొన్నారు.



# యూరియా సరఫరాలో చేతులెత్తేస్తున్న అధికారులు

(మొదటిపేజీ తరువాయి)

వారివైపు కన్నెత్తి కూడ చూడడం లేదన్న విమర్శలు ఉన్నాయి. డీలర్లు యూరియా 400 నుంచి 450 రూపాయలకు విక్రయిస్తున్నా పట్టించు కోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. డీలర్లు ఇష్టారీతిన విక్రయిస్తున్నా వ్యవసాయశాఖ అధికారులు వాళ్లను వెనకేసుకుని వస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎరువుల పరిశ్రమలు నుంచే ఎక్కువ పెట్టి కొనుగోలు చేస్తున్నరు బహిరంగ మార్కెట్‌లో డిమాండ్ ఉండడం కారణంగా పరిశ్రములు విక్రయాలు సరఫరాను తమకు అనుకూలంగా చేసుకుంటున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. వ్యవసాయ శాఖలో జిల్లా పరిధిలో జెడితోపాటు, ఎనిమిది మంది ఏడిఎలు, 32 మంది మండల వ్యవసాయ అధికారులు దాదాపు 400 మంది సచివాలయాల పరిధిలో పనిచేసే వ్యవసాయ శాఖ సహాయకులు అందుబాటులో ఉన్నా పర్యవేక్షణ చేయక పోవడం వెనుకు వీరి అవినీతి కనిపస్తుంది. డీలర్లు కూడ ప్రతి లోడ్‌కు అధికారులకు ఇచ్చే మామూళ్ల మూలంగానే అన్న విమర్శలు ఉన్నాయి. ఎరువులు డిమాండ్ సరఫరా పర్యవేక్షణకు ఎడిఎ పిపి(ప్లాంట్ ప్రొడక్షన్) ప్రత్యేకంగా జిల్లాకు ఒకరు ఉన్నా ఈ వ్యవహారంలో ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. రైతులకు అందుబాటులో ఉంటూ సాగుకు సలహాలు సూచనలు చేయడంతోపాటు ఎరువుల వినియోగంపైనా తగిన సూచనలు ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. అయితే సచివాలయ వ్యవస్థ రావడంతోపై స్థాయి అధికారులు కేవలం మామూళ్ల వసూళ్లకే పరిమితం అవుతున్నారని విమర్శలు వస్తున్నాయి. మరోపక్క డీలర్లు బయో ఉత్పత్తులను విచ్చల విడిగా విక్రయాలు చేస్తున్నా వ్యవసాయశాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. విక్రయాలు పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు డీలర్లు తమ దుకాణాల వద్ద స్టాకు వివరాలు, విక్రయించే ధరలు ప్రదర్శించాల్సి ఉన్నా నామమాత్రపు ప్రదర్శనలు అధికారులకు కనిపించవు. దుకాణాలు పరిశీలించాలన్ని మౌలిక సూత్రాలను వ్యవసాయశాఖ అధికారులు తుంగలో తొక్కడం వలనే డీలర్లు ఇష్టారాజ్యంగా అధిక ధరలకు విక్రయాలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారు. ప్రభుత్వం పర్యవేక్షణకు అధికారులను నియమించినా వాళ్లు నిర్లక్ష్యంగా ఉండంతోనే దళారులు రంగలోకి వస్తూ ఎరువులు నల్ల బజారులో విక్రయాలు చేస్తున్నారు. ఇకనైనా వ్యవసాయ శాఖ అధికారులు ఎరువుల సరఫరాపై పర్యవేక్షణ ఉంచడంతోపాటు డీలర్లను తరచూ తనిఖీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అర్జీదారుల సమస్యలపై సకాలంలో అధికారులు పరిష్కారం చూపాలి

(మొదటిపేజీ తరువాయి)

అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు...** రెవెన్యూ-419, పంచాయతీరాజ్-47, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-15, గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ -49, హోమ్ -34, సర్వే శాఖ-12, హౌసింగ్- 2, విద్యుత్ శాఖ-4, పాఠశాల విద్యాశాఖ-2, సాంఘీక సంక్షేమ శాఖ - 1, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ - 4, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ -2, వాటర్ రిసోర్సెస్ -4, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ -4, రూరల్ వాటర్ సప్లై -2, ఫ్యామిలీ వెల్ఫేర్ -9, రూరల్ డెవలప్మెంట్ -2, జి ఎస్ డబ్ల్యూ ఎస్ -2, స్కిల్ డెవలప్మెంట్ -2, డిసేబుల్ వెల్ఫేర్ -2, టిటిడి -2, ఫారెస్ట్ -3, ఏడి హ్యాండ్లూమ్స్ -1, డిసిఓ -1, హార్టికల్చర్ - 1, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ -2, ఫిషరీస్ -1, మైన్స్ అండ్ జియాలజీ -1, మెప్మా -3, సివిల్ సప్లైస్ -6, టిడ్కో - 1, తుడా -4, మొత్తం 644 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు



అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# సరదా.. సరదా.. సిగిరెట్టు.. అసలు ధరకు దొరికితే ఒట్టు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** దొరలు తాగే భలే సిగరెట్టు,పట్టుబట్టి లాగితే స్వర్గానికి తొలిమెట్టు అన్నాడో సినీ కవి ఆనాడు.ఒంటరిగా ఉన్నా, ఒత్తిడిలో ఉన్నా, సంతోషంలో, బాధలో సిగరెట్టు దమ్ము కొడితే ఆకిక్కే వేరప్పా అనుకునే ధూమపాన ప్రియులు స్నేహితుడిగా భావించే సిగరెట్ ధరలు ఆకాశాన్నంటాయి. మార్కెట్ విశ్లేషకులు ఇందుకు అనేక కారణాలు చెబుతున్నారు. పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించి ప్రజారోగ్యాన్ని కాపాడటం, పన్ను ఎగవేతను అరికట్టడం, సిగరెట్లపై 40 శాతం జీఎస్టీతో పాటు భారీ ఎక్సైజ్ డ్యూటీ వసూలు చేయనున్నారన్న ప్రచారంతో వ్యాపారస్తులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌ను ప్రోత్సహిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. 2026 బడ్జెట్‌లో పొగాకు ఉత్పత్తుల ధరలు గణనీయంగా పెరుగుతాయన్న వార్తలు నేపథ్యంలోనూ ఇప్పటికే ఉన్న స్టాక్‌ను నిల్వచేసి, బ్లాక్‌లో అమ్ముకునేందుకు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయాలు చేపడుతున్నట్లూ విమర్శలు ఉన్నాయి. సిగరెట్లపై 40 శాతం వరకు ఎక్సైజ్ సుంకం,మొత్తం పన్ను భారం 53 శాతం పైగా పెరిగనుండడంతో వ్యాపార వర్గాలు కొన్ని బ్రాండ్లను అమ్ముతున్న ధర కంటే 20 రోజులుగా ప్యాకెట్ కు 10 నుంచి 20 రూపాయలు పెంచి విక్రయిస్తున్నారు. మరి మరికొన్ని బ్రాండ్లు వారం నుండి పూర్తిగా మార్కెట్లో లభించడం లేదని పలువురు చెబుతున్నారు. చిట్టమూరు మండలంలో పెద్ద మొత్తంలో సిగరెట్ విక్రయాలు లేకపోయినా ఆయా గ్రామాల్లో 5 నుండి 10 వరకు భట్టీకొట్లు, చిన్నపాటిషాపుల్లో సిగరెట్ అమ్మకాలు కొనసాగిస్తున్నారు. చిట్టమూరు మండలంలోని పలు గ్రామాల నుండి కోట,నాయుడుపేట కేంద్రంగా సిగరెట్లు కొనుగోలు చేసి రిటైల్‌గా విక్రయాలు కొనసాగిస్తుంటారు. ప్రస్తుతం ఆయా ప్రాంతాలలో పెరిగిన రేట్లతో సిగరెట్లను కొనుగోలు చేయాల్సి రావడంతో రిటైర్ వారు అదనంగా రూపాయి వెచ్చించి అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడడంతో ధూమపాన ప్రియుల నుండి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోందని పలువురు వాపోయారు. కొన్ని బ్రాండ్లు పూర్తిగా అందుబాటులో లేకపోవడం,సంక్రాంతి నుండి సిగరెట్లు ధరలను రోజుకో రేటుతో పట్టణ ప్రాంత వ్యాపారస్తులు పెంచి అమ్ముతున్నారు. గత వారం నుండి కొన్ని బ్రాండ్లు,పెంచిన ధరలకు సైతం సిగరెట్లు దొరక్కపోవడం చిన్నపాటి వ్యాపారస్తులకు తలనొప్పిగా మారింది. ధూమపాన ప్రియులకు సాంత్వన, ఆనందాన్నిచ్చే సరదా సరదా సిగరెట్టు అసలు ధరకు దొరకడం లేదని క్షేత్రస్థాయిలో ప్రస్తుతం ప్రచారం ఊపందుకుంది.



## రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో మధు రెడ్డి గిరిజన కాలనీలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సోమవారం ఉదయం రోటరీ క్లబ్ సభ్యుడు బండి ధనంజయ రెడ్డి తన తల్లి బండి సంపూర్ణమ్మ జ్ఞాపకార్థం 50 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ధనంజయ రెడ్డి తల్లి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాని ఇవ్వడం అభినందనీయమని, వారు రోటరీ వెస్ట్‌క్లబ్‌కి, ప్రజలకు ఉపయోగపడే చాలా మంచి కార్యక్రమాలు చేస్తుంటారని, వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లసిరి గోపాల్ రెడ్డి, రామ్మోహనరావు, వాసు గౌడ్, సనత్‌కుమార్ రెడ్డి, నాసినాగులు, బొమ్మిడి శ్రీనివాసులు, తాళ్లూరి శ్రీనివాసులు, కోట కృష్ణ, సిద్దారెడ్డి, మూలి హరినాథ్ రెడ్డి, శ్రీనివాసరావు, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఉపాధిహామీ పథకం గతంలో విధంగానే కొనసాగించాలి

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గతంలో అమలు చేసినవిధంగానే కొనసాగించాలని గూడూరు సిపిఐ కార్యదర్శి శశికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం చిల్లకూరు మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమంలో డిమాండ్ చేసారు. నెలబల్లి సిపిఐ శాఖ కార్యదర్శి అద్దంకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిధుల లేమితో ఆర్థికంగా పలు ఇక్కట్లు ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వాలను 40 శాతం పథకం అమలు భాధ్యతలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం దారుణమని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు బాలిపాక గోపాల్ మాట్లాడుతూ అంకెల గారడీ మాటల మాయాజాలంతో కేంద్ర ప్రభుత్వం నడుస్తున్నదని, ప్రజా సంక్షేమం పేదల సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోలేని పాలకులు సిగ్గు పడాలన్నారు. సిపిఐ మహిళా సంఘం నాయకురాలు అన్నపూర్ణమ్మ, విధ్యార్థి ,యువజన సంఘం తదితర అనుబంధ సంఘాల భాధ్యులు పాల్గొన్నారు.




## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని పెద్ద చెరువులో సోమవారం ఉదయం ప్రమాద వశాత్తు కాలుజారి చెరువులోపడి చెవిటి రామన్న (75) మృతి చెందాడు.మృతుడు ఉదయం కాలకృత్యాలు ముగించుకోవడానికి చెరువు లోనికి వచ్చాడు, ప్రమాదవాసత్తు కాలు జారీ పడిపోయాడు, దాదాపు 30అడుగుల లోతైనా గుంతలు ఉండడం వలన బయటికి రాలేకపోయాడని మృతుని బంధువులు తెలి పారు. మృతునికి ఒక కుమారుడు ఉన్నాడు.



## రేపు వాకాడులో రెవెన్యూ క్లినిక్ : తహసీల్దార్

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** రేపు బుధవారం వాకాడు తహసిల్దార్ కార్యాలయం వద్ద రెవిన్యూ క్లినిక్ ను నిర్వహిస్తున్నట్లు చిట్టమూరు తహసిల్దార్ రామయ్య తెలిపారు. తిరుపతి జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్, సూళ్లూరుపేట ఆర్డిఓల ఆధ్వర్యంలో నిర్వహించనున్న రెవెన్యూ క్లినిక్ ను చిట్టమూరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు ఈ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు తెలిపిన తహసిల్దార్ రామయ్య రెవెన్యూ, ఇతర సమస్యలపై ఆధారాలతో అర్జీసమర్పించుకోవాలన్నారు. మంగళవారం నిర్వహించాల్సిన రెవిన్యూ క్లినిక్‌ను బుధవారానికి వాయిదా వేసినట్లు తెలిపారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పౌష్టికాహారం పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల నందు కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో బాలింతలకు ఇన్‌చార్జ్ ఆర్ఎంఓ డాక్టర్ ప్రసన్న పౌష్టికాహారం పంపిణీ చేశారు. సోమవారం ఏరియా హాస్పిటల్ నందు నిరుపేదలైన బాలింతలకు కృపట్రస్ట్ ద్వారా అధ్యక్షుడు కటకం శ్రీనివాసులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు ఎక్కడుంటే అక్కడ కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని తెలియజేశారు. డాక్టర్ ప్రసన్న మాట్లాడుతూ కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినెల ప్రభుత్వ హాస్పిటల్ నందు క్రమం తప్పకుండా బాలింతలకు, పేషెంట్లకు పౌష్టికాహారం పంపిణీ చేయడం చాలా సంతోషమన్నారు. దూర ప్రాంతాల నుండి హాస్పిటల్‌కి వచ్చే పేద ప్రజలకు ట్రస్ట్ సభ్యుల చేస్తున్న సేవలు ఎందరికో స్ఫూర్తినిస్తాయన్నారు. సమాజ సేవలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు అత్తి మంజూరి గోపాల్ , కసుకుర్తి కోటేశ్వరరావు, కన్వీనర్ రమేష్, సభ్యులు చవల సురేంద్ర, పెయ్యల రమణయ్య, ఎస్ కే ముజీఫ్, పెరిమేటి చెంచయ్య, కోడి శివ, తదితరులు పాల్గొన్నారు.




## రక్తహీనత, ఉమెన్ ట్రాఫికింగ్‌పై అవగాహన

**గూడూరు, మేజర్‌న్యూస్:** మిషన్ శక్తి-సంబల్, బేటీ బచావో-బేటీ పడావో వార్షిక ప్రణాళికలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఉదయం గూడూరు ప్రాజెక్టు అశోక్‌నగర్ సెక్టార్ పరిధిలోని అశోక్ నగర్ అంగన్వాడీ కేంద్రం నందు రక్తహీనత, మహిళల అక్రమ రవాణా నివారణ చర్యలు మీద అవగాహన కల్పించడమైనది. సూపర్ వైజర్ సుజన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి పోషకాహారం తీసుకోవాలని అలాగే రక్తపరీక్షలు చేసుకొని హెచ్‌బి శాతం తెలుసుకోవాలన్నారు. రక్త హీనత వలన వచ్చే అనారోగ్య సమస్యలు వివరించారు. అంతే కాకుండా నేడు యువత చెడు అలవాట్లుకు బానిసలై చిన్న పిల్లలపై అఘాయిత్యాలకు చేస్తున్నారని ఇది చెడు సంప్రదాయమన్నారు. కిశోర బాలికలను మభ్యపెట్టి సినిమా చాన్స్ ఇప్పిస్తామని తీసుకెళ్లి వ్యభిచార గృహాలకు అమ్మేస్తున్నారని ఇలాంటివి జరగకుండా వుండాలంటే చదువు, నైపుణ్యం పెంపొందించు కోవాలన్నారు. పోక్సో చట్టం గృహహింస నిరోధక చట్టం మొదలైన వాటిమీద తల్లులకు అవగాహన కల్పించడమైనది. అనంతరం తల్లుకు రక్త పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం క్రిష్ణమ్మ, అంగన్వాడీ కార్యకర్త తులసి, ఆశ కార్యకర్త చెంగాళమ్మ పాల్గొన్నారు.



## బడ్జెట్లో విద్యారంగాన్ని విస్మరించారు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కేంద్ర బడ్జెట్ నిరాశాజనకంగా



ఉందని, విద్యారంగానికి నిధులు కేటాయించకుండా పూర్తిగా విస్మరించారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు పవిత్ర, అక్బర్ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యపై జీడీపీలో 6 శాతం ఖర్చు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం కేవలం 0.3 శాతం మాత్రమే కేటాయించడం రాష్ట్ర విద్యార్థులకు తీవ్ర నష్టం జరగనుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఇప్పటికే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు దాదాపు 80వేల పాఠశాలలు మూసివేత, విలీనం చేసి పేద విద్యార్థులను బడి దూరం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలోను అదేపరిస్థితి కొనసాగుతోందని, ఉపాధ్యాయ నియామకాల అవసరం మేరకు లేకపోవడం గ్రామీణ పేదవిద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు, పెరుగుతున్న డ్రాప్‌అవుట్లు రాష్ట్ర ప్రభుత్వ విధానాల వైఫల్యానికి నిదర్శనమన్నారు. ప్రైవేటీకరణ విధానాలు రాష్ట్రంలో విద్యను మరింత బలహీన పరుస్తున్నాయని, కార్పొరేట్లకు లాభాలు సమకూర్చేలా విద్యార్థుల గొంతులు కోసే విధంగా ఉందని, ఇప్పటికే రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా రంగం బలోపేతం చేయడానికి తగిన నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 7న బహుజనుల రాజ్యాంగ హక్కుల సదస్సు

**జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** బహుజనసేన-ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బి.సి, ముస్లిం, క్రైస్తవ మైనారిటీల రక్షణ, రాజ్యాంగ హక్కుల సాధన కోసం బహుజనుల రాజ్యాంగ హక్కుల సదస్సును ఫిబ్రవరి 7వ తేదీన కుప్పంలో నిర్వహించనున్నట్లు బహుజనసేన చిత్తూరు జిల్లాఅధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ తెలిపారు. బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు చందు ఆదేశాల మేరకు సోమవారం కుప్పం నియోజకవర్గంలోని కుప్పం పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు చలోకుప్పం రాజ్యాంగ హక్కుల సదస్సు పోస్టర్సను ఆవిష్కరించారు. బహుజన సేన చిత్తూరు జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్, శివకుమారులు మాట్లాడుతూ ఈ సదస్సులో ప్రధానంగా బహుజనుల హక్కుల పరిరక్షణకై ప్రభుత్వం ముందు పలు కీలక డిమాండ్లను ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందప్ప, చిత్తూరు జిల్లా అధ్యక్షులు సతీష్, జిల్లా ఉపఅధ్యక్షులు కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, కుప్పం నియోజకవర్గం క్రిస్టియన్ విభాగ అధ్యక్షు లు యోనా పాస్టర్, కుప్పం నియోజకవర్గం క్రిస్టియన్‌వివాద ఉపాధ్యక్షులు అరుణా చలం, కుప్పంమండల అధికారప్రతినిధి సందీప్, బహుజన నాయకులు సత్యరాజ్, అడవి బూదుగురు శివ, హరి, కుప్పం ముస్లింసోదరులు రోషన్, హయాజ్ పాల్గొన్నారు.



## రెట్టపల్లి ఉన్నత పాఠశాలలో బాలికాదినోత్సవం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నెలబల్లి రెట్టపల్లి ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ రేణుకమ్మ మాట్లాడుతూ యుక్త వయసు పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి వివరించారు. బాలికావిద్య, ప్రాముఖ్యత, బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు, వివరించారు. ప్రతి ఒక్క తల్లి ఆడబిడ్డ పుట్టిన తర్వాత ఒక మొక్క నాటాలని చెప్పారు. అనంతరం పిల్లల చేత బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌ను చేయాలని ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, అంగన్‌వాడి కార్యకర్త మస్తానమ్మ, లీలావతి, ఆయ సుబ్బమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ సామాజిక తనిఖీలను సమగ్ర సర్వేల నిర్వహించండి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలో నిర్వహించిన 2024 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ బృందం, ఉపాధి హామీ సిబ్బంది సమగ్ర సర్వేలను చేపట్టాలని మండల అభివృద్ధి అధికారి నీలకంటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ బృందం, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. నేను మాట్లాడుతూ 2024 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద మండలంలో చేపట్టిన పనులను తనిఖీ సిబ్బంది రాబోవు 15 రోజులలో సంబంధిత పనులపై ఆడిట్ నిర్వహిస్తారు. వీటికి సంబంధించి రికార్డులను చెల్లింపు ఆర్డర్ కాపీలను తనిఖీ బృందానికి అందించాలని ఆయన అధికారం ఆదేశించారు. తనిఖీ బృందంతో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామ పంచాయతీలలో అందరు ప్రజా ప్రతినిధులకు ముందస్తుగా తెలియజేసి సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక తనిఖీ సిబ్బంది ఎస్ఆర్‌పి మొర్లాల్ డిఆర్పిలు కుమార్ లోకేష్ ఉపాధి హామీ ఏపీవో గుణశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.






## "ఉన్నతి మ్యాంగో" పథకాన్ని సీఎం ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడిలో సమగ్ర అభివృద్ధికి రాష్ట్రీయ సేవా సమితి, కోకాకోలా ఇండియా ఫౌండేషన్, న్యూ డిల్లీ సహకారంతో నాణ్యమైన మామిడి ఉత్పత్తులు సాధించడం లక్ష్యమని రాస్ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.వెంకటరత్నం, కె.వి.కె సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా.ఎస్.శ్రీనివాసులు తెలిపారు. మామిడి సాగులో నూతన అధ్యాయాన కోసం "ఉన్నతి మ్యాంగో" పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పంలోని తన నివాసంలో సోమవారం లాంఛనంగా ప్రారంబించినట్లు తెలియజేశారు. ఈ పథకంలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి విస్తీర్ణం అధికంగా ఉన్న 20 మండలాలను ఎంపిక చేశామన్నారు. ఆయా మండలాలలో మామిడి సాగులో వృద్ధి సాధించటానికి చేపట్టవలసిన సమగ్ర పంట యాజమాన్యం, అధిక సాంద్రత పద్దతిలో మామిడి సాగు, యంత్రీకరణ, పాత తోటల పునరుద్దరణ, మామిడిలో టాప్ వర్కింగ్, మామిడి ఉత్పత్తుల విలువజోడింపు మొదలైన నూతన సాంకేతికతను ప్రదర్శానా క్షేత్రాల ద్వారా రైతులకు చేరవేసి మామిడిలో ఆదర్శ తోటలను ఏర్పాటు చేస్తామన్నారు. విజ్ఞాన యాత్రల ద్వారా జిల్లాలోని ఇతర మామిడి రైతులకు అవగాహన కల్పిస్తామని సిఎంకు వారు వివరించారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కోకాకోలా ఫౌండేషన్ వంటి అంతర్జాతీయ సంస్థతో కలిసి రైతులకు లబ్ధీ చేకూర్చటానికి పథకాన్ని నిర్వహిస్తున్న రాస్ స్వచ్ఛంద సంస్థ అధికారులను అభినందించారు. ఆధునిక సాంకేతికత, మేలైన సాగు పద్దతులను జోడించి మామిడి రైతుల ఆదాయం పెంచేలాగా కృషి చేయాలని రాస్ కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాస్ ప్రధాన కార్యదర్శి, కె.వి.కె ఛైర్మన్ డా.ఎస్.వెంకటరత్నం, రాస్ కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డా.ఎస్.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ డైరెక్టర్లు వి. నాగరాజు, రమేశ్ రెడ్డి పాల్గొన్నారు.

## టిటిడి బర్డ్ ఆసుపత్రిని పరిశీలించిన - టిటిడి జేఈవో (వైద్యం,విద్య) డా. ఎ. శరత్

**- బర్డ్ లో అందుతున్న వైద్యం పట్ల రోగుల ముఖాలలో సంతోషం కన్పిస్తోంది**
**- సర్జరీలకు వెయింట్ సమయాన్ని తగ్గించేందుకు చర్యలు**



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** టిటిడి బర్డ్ ఆసుపత్రిలో అందుతున్న వైద్యం పట్ల చికిత్స పొందుతున్న రోగుల ముఖాలలో చాలా సంతోషం కనిపిస్తోందని టిటిడి జేఈవో (వైద్య విద్య) డా. ఎ. శరత్ వెల్లడించారు. బర్డ్ డైరెక్టర్ డా. జి. జగదీశ్ తో కలిసి జేఈవో డా. ఎ. శరత్ సోమవారం బర్డ్ ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో (వైద్యం,విద్య) మాట్లాడుతూ, బర్డ్ ఆసుపత్రిని జాతీయ స్థాయిలో నిలబెట్టేలా వైద్య సేవలు అందించాలని కోరారు. బర్డ్ ఆసుపత్రిలో సర్జరీల సమయాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని వైద్యులకు సూచించారు. ప్రస్తుతం నెలకు 10 వేల ఓపీలు, 7 వేల సర్జరీలు జరుగుతున్నాయని, ఓపీ సేవలను, సర్జరీల సంఖ్యను మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సర్జరీలకు వెయిటింగ్ సమయాన్ని తగ్గించేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు, వైద్యులు, సిబ్బంది, మందులు, పరికరాలను సమకూర్చుకోవాలని కోరారు. మోకాలి మార్పిడి, తదితర శస్త్ర చికిత్సలకు ఉపయోగించే అవసరమైన పరికరాలను మరింత నాణ్యంగా ఉండే వాటిని ఎంపిక చేసుకోవాలన్నారు. కృత్రిమ కాలు తయారీకి అవసరమైన సిబ్బందిని, వస్తు సామాగ్రిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. బర్డ్ లో వైద్య సేవలకు గ్రామీణ ప్రాంతాల రైతులకు, నిరుపేదలు వస్తున్నారని వారికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. దివ్యాంగ పిల్లలకు సర్జరీలను తక్షణం చేయాలని, జాయింట్ రీప్లేస్మెంట్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్యులకు సూచించారు. అనంతరం బర్డ్ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులకు అందుతున్న సదుపాయాలు, వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అత్యవసర వార్డు, జనరల్ వార్డు, ఓపి వార్డులను, కృత్రిమ కాలు తయారీ విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, అన్నప్రసాదాల నాణ్యత గురించి రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోగులు టిటిడి అందిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బర్డ్ మెడికల్ సూపరింటెండెంట్ డా. వెంకట రెడ్డి, ఎస్ఈలు శ్రీ వేంకటేశ్వర్లు, మనోహరం, నరసింహ మూర్తి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి కి బలమైన పునాది కేంద్ర బడ్జెట్...

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 'తుడా' ను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం ..**
**విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు..**



**తిరుపతి, మేజర్ న్యూస్ :** రైతులు మహిళలు యువత పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందించబడినది కేంద్ర బడ్జెట్ అని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి చెప్పారు. రేణిగుంట రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పనబాక లక్ష్మి జిల్లా ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డిలు పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదిగా కేంద్ర బడ్జెట్ నిలుస్తుందని చెప్పారు మంత్రి నారా లోకేష్ సూచనలు ప్రణాళికలతో బడ్జెట్ భవిష్యత్తు తరాల అవసరాలను పరిగణలోకి తీసుకొని రూపొందించబడిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వ హయాంలో టీటీడీ లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంలో జరిగిన విషయం హైకోర్టు నియమించిన సిట్ నివేదికలో స్పష్టంగా వెల్లడైందని అది నెయ్యే కాదని సింథటిక్ నెయ్యి అని గుర్తు చేశారు. అయితే ఆ నివేదికలోని వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నంలో వైసిపి నాయకులు కల్తీ జరగలేదని అడ్డగోలుగా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు. మంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం పారదర్శకతతో నిజాలను ప్రజల ముందుకు తీసుకొస్తుందని భక్తుల విశ్వాసాన్ని కాపాడటమే తమ ప్రభుత్వం లక్ష్యమని చెప్పారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై శ్రీవారి పాదాల చెంతకైన కాణిపాకం దగ్గరకైనా వచ్చి ప్రమాణం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని కల్తీ జరగలేదని చెప్పటానికి వైసిపి నాయకులు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. అవునా వైసీపీ నాయకులు అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు పై చేసిన అనుషిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాయలసీమ ప్రాంత పురోగతికి దోహదపడుతుందో వివరించారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యాశాఖ మంత్రి లోకేష్ అభివృద్ధి వైపు పరుగు పెట్టిస్తుంటే దానిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అనవసరమైన రాజకీయాలు చేస్తున్నారని డాక్టర్ దివాకర్ రెడ్డి ఆరోపించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ సుగుణమ్మ యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సదాశివం, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, రాష్ట్ర మౌలిక సదుపాయాల కార్పొరేషన్ డైరెక్టర్ ఊకా విజయకుమార్, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, శ్రీ తాతయ్యగుంట గంగమ్మ గుడి ఛైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి జె డబ్ల్యూ విజయ్ కుమార్, తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ముని రామయ్య లు పాల్గొన్నారు.

## నమః శ్శివాయ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా మృత్యుంజయ స్వామి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ మృత్యుంజయ స్వామి వారికి ప్రత్యేకపూజలు ,అభిషేకం, హారతులు నైవేద్యంలను ఆలయ అర్చకులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## ఈఎస్ఐ డిస్పెన్సరీల జాప్యంపై లోక్‌సభలో ఎంపీ గురుమూర్తి ప్రశ్న

**- కలిచేడు, తలుపూరు ఎంఎల్‌డబ్ల్యూఓ పాఠశాల పునరుద్ధరణపై అనుబంధ ప్రశ్న**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంటు పరిధిలోని ఈఎస్ఐ డిస్పెన్సరీల ప్రారంభంలో జరుగుతున్న జాప్యంపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సోమవారం లోక్‌సభలో ప్రశ్నించారు. ఇందుకు అనుబంధ ప్రశ్నగా 2023 నవంబర్‌లో కలిచేడు, తలుపూరు ప్రాంతాల్లో ఎంఎల్‌డబ్ల్యూఓ పాఠశాల భవనాల పునరుద్ధరణకు సంబంధించిన లేవుట్‌లు, డ్రాయింగ్‌లు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు తదుపరి కార్యాచరణ ప్రారంభం కాకపోవడాన్ని ఆయన ప్రస్తావించారు. అలాగే 1950లో కలిచేడులో నిర్మించిన జనరల్ ఆసుపత్రి, టీబీ ఆసుపత్రుల సేవలను ప్రభుత్వం ఎప్పుడు పునరుద్ధరిస్తుందో తెలియజేయాలని కోరారు. ఈ ప్రశ్నలకు కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 17 ఈఎస్ఐ డిస్పెన్సరీల ఏర్పాటుకు ఈఎస్ఐసీ ప్రాథమిక అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. అయితే డిస్పెన్సరీల నిర్వహణ, సిబ్బంది నియామకం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండటంతో జాప్యం జరిగిందని స్పష్టం చేశారు. తిరుపతి జిల్లాలోని తిరుమల తిరుపతి దేవస్థానం, సత్యవేడు, వరదయ్యపాలెం, నాయుడుపేట ప్రాంతాల్లోని ఐదు డిస్పెన్సరీలు, అలాగే నెల్లూరు జిల్లా ముత్తుకూరులోని ఒక డిస్పెన్సరీకి అవసరమైన వైద్య, పారామెడికల్, నర్సింగ్ సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. మిగిలిన డిస్పెన్సరీలకు సంబంధించి కూడా ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. పారిశ్రామిక కార్మికుల ఆరోగ్య హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ఈఎస్ఐ డిస్పెన్సరీలను త్వరగా ప్రారంభించేలా కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకొస్తున్నామని ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి స్పష్టం చేశారు. కలిచేడు ఆసుపత్రి పునరుద్ధరణ అంశంపై స్పందిస్తూ, ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలంటే కొన్ని నిర్దిష్ట నిబంధనలు ఉంటాయని, ఆ ప్రాంతంలో బీమా పొందిన ఉద్యోగుల సంఖ్యను బట్టి ఆ నిబంధనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.

## పి జి ఆర్ ఎస్ కార్యక్రమం లో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించండి

**- కమిషనర్ పి. నరసింహ ప్రసాద్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** నగర పాలక కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. నగర పాలక పరిధిలోని ప్రజలు తమ సమస్యలపై కమిషనరుకు వినతి పత్రాలు సమర్పించి పరిష్కరించాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. క్షేత్రస్థాయి విచారణ చేసి సత్వరం పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. పీజీ ఆర్ఎస్ లో అందే ప్రతి ఫిర్యాదుపై తప్పనిసరిగా క్షేత్రస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలన్నారు. గత వారం అందిన వినతులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగేంద్ర, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## నాయుడుపేటను చెత్త రహిత పట్టణంగా మారుద్దాం

### - మున్సిపల్ కమిషనర్ షేక్ .ఫజులుల్లా

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా పిలుపునిచ్చారు. పట్టణంలో చెత్త రహిత పర్యావరణాన్ని నిర్మించే దిశగా నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ కీలక అడుగు వేశారు. మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లాపట్టణ ప్రజలకు 'హోమ్ కంపోస్ట్ కిట్లను' పంపిణీ చేస్తూ, ఇంటి వద్దే తడి చెత్తను ఎరువుగా ఎలా మార్చుకోవాలో ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించిన ఆయన, ప్రజలకు హోమ్ కంపోస్ట్ కిట్ల వినియోగంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం నాయుడుపేట మున్సిపాలిటీ మెప్మా విభాగంలో హోమ్ కంపోస్ట్ కిట్లను నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ద్వారా మున్సిపల్ కార్యాలయం వద్ద స్వయం సహాయక సంఘ ఆర్పి లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఉత్పత్తి అయ్యే తడి చెత్తను రోడ్లపై పారేయకుండా, మున్సిపాలిటీ అందజేస్తున్న కంపోస్ట్ కిట్ల ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చుకోవచ్చని తెలిపారు. ఆర్పి లందరూ కూడా వారి స్వయం సహాయక సంఘ సభ్యులకు అదేవిధంగా ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించాలని అదేవిధంగా తడి చెత్త పొడి చెత్త వేరుచేసి ఇవ్వాలని ఇప్పుడు పంపిణీ చేసిన ఈ హోం కామ్ పోస్ట్ కిట్లను సద్వినియోగం చేసుకొని వాటి ద్వారా తయారైన ఎరువును ఇంటి వద్ద గల పెరటి తోటలకు మిద్దె తోటలకు ఉపయోగించుకోవచ్చని తద్వారా చెత్త నుండి కూడా సంపద సృష్టించవచ్చని తెలియజేశారు, ఈ విధంగానే సంఘ సభ్యులను కూడా హోమ్ కంపోస్టు తయారు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని తెలియజేశారు. మున్సిపల్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఈ కిట్లను ఎలా ఉపయోగించాలి, తడి చెత్తను ఎలా వేరు చేయాలి అనే అంశాలపై ప్రత్యక్షంగా వివరించారు. ప్రజలందరూ బాధ్యతగా ఈ కిట్లను వినియోగించి, నాయుడుపేటను ఆదర్శవంతమైన పర్యావరణ హిత పట్టణంగా మార్చాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

**-సిబ్బందికి కఠిన ఆదేశాలు** పట్టణంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగుపరచాలని, మున్సిపాలిటీ అధికారులకు ,సచివాలయ సిబ్బంది కి ప్రతి ఇంటికీ వెళ్లి ఈ కంపోస్ట్ కిట్ల వినియోగంపై అవగాహన కల్పించాలని కమిషనర్ ఆదేశించారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కమిషనర్ చొరవతో నాయుడుపేటలో హోమ్ కంపోస్టింగ్ పట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం సురేంద్ర, సీఓలు నారాయణమ్మ, చెంచు లత , ఆర్పీలు,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది , పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## ఆసుపత్రుల్లో హెర్బల్ పార్కుల ఏర్పాటుకు కృషి

### - సిఈఓ ఆవుల చంద్రశేఖర్ వెల్లడి

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో హెర్బల్ పార్కుల ఏర్పాటుకు కృషిచేస్తున్నట్లు ఏపీ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఈఓ) ఆవుల చంద్రశేఖర్ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు, ఏపీ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి సత్యకుమార్, ముఖ్య కార్యదర్శి సౌరబ్ గౌర్ నిర్ణయించారని చెప్పారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, తొలిదశలో జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో హెర్బల్ పార్కుల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుపతి లోని రుయా ఆసుపత్రిని బోర్డు సిఈఓ చంద్రశేఖర్ సోమవారం ప్రత్యేకంగా సందర్శించారు. రుయా ప్రాంగణంలో మొక్కల పెంపకానికి అనువైన నాలుగు స్థలాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఈఓ వెంట రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జె. రాధ, ఇంజనీర్ డి. లావణ్య, ఉద్యానవనాధికారి ఆర్. జ్యోత్స్న, డాక్టర్ హరికృష్ణ తదితరులున్నారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, ఆసుపత్రి ప్రాంగణంలో హెర్బల్ పార్కుతో పాటు, వాకింగ్ ట్రాక్, సీటింగ్ బెంచీలు, పూల మొక్కలు, తాగునీటి వసతి ఏర్పాటు చేస్తామన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి, రోగులకు మానసిక ఆనందం పెంపొందిస్తామని వివరించారు. ఇందుకోసం ప్రభుత్వ నిధులతో పాటు, పారిశ్రామికవేత్తలు, దాతలు, స్వచ్ఛంద సంస్థల మద్దతు తీసుకుంటామన్నారు. హెర్బల్ పార్కుల ఏర్పాటుకు దాతలు దత్తత తీసుకోవచ్చని, కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద నిధులు కేటాయించవచ్చని తెలిపారు. విలువైన ఔషధ మొక్కల సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రోత్సాహం అందిస్తున్నాయని ఏపీ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు సిఈఓ ఆవుల చంద్రశేఖర్ అన్నారు. జాతీయ ఔషధ మొక్కల బోర్డు ఆయుష్ మంత్రిత్వ శాఖ కింద ఔషధ, సుగంధ మొక్కల సాగు, వాణిజ్యాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. అశ్వగంధ, వేప, తులసి వంటి మొక్కల సంరక్షణకు ఆర్థిక సహాయం అందిస్తాయన్నారు. స్థానిక ఆసుపత్రులు, ఆయుర్వేద కేంద్రాలు ఈ మూలికలను ప్రాథమిక చికిత్స కోసం వాడుతున్నాయన్నారు. అలాగే సుగంధి పాల వంటి మొక్కలు వ్యాధి నివారణకు ఉపయోగపడతాయన్నారు. ఔషధ, సుగంధ మొక్కల ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. జాతీయ ఔషధ మొక్కల బోర్డును 2000 సం.లో స్థాపించారని, ఈ సంస్థ, ఔషధ మొక్కల సాగు, సంరక్షణ, ఎగుమతులను ప్రోత్సహిస్తుందని వివరించారు. ప్రధానంగా ఔషధ మొక్కలు వేప, అశ్వగంధ, పునర్నవ, తులసి వంటివి వ్యాధి నిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగపడతాయన్నారు. సుగంధ మొక్కలు లెమన్‌గ్రాస్, రోజ్ పెటల్స్, సుగంధ పాల వంటివి సుగంధ తైలాల కోసం, చర్మ సంరక్షణకు (సుగంధి ఉటానే పౌడర్) వాడతారని వివరించారు. ఆసుపత్రి చికిత్సలో కూడా వీటి ఉపయోగాలున్నాయన్నారు. ఆయుర్వేద, సిద్ధ, యోగా కేంద్రాలలో ఇవి మందులుగా, చలువ చేసే పదార్థాలుగా, యాంటీ బాక్టీరియల్ మందులుగా వాడతారని తెలిపారు. సాగు మార్గదర్శకాలకు సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడిసినల్ అండ్ అరోమాటిక్ ప్లాంట్స్ ఈ మొక్కల నాణ్యమైన సాగుపై సాంకేతికతను అందిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు కూడా ఈ రంగంలో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహిస్తోందని సిఈఓ ఆవుల చంద్రశేఖర్ వివరించారు. ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి అధికారులు, పలువురు వైద్యులు, విశ్రాంత ప్రొఫెసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మాతృమూర్తి పై వాట్సప్ గ్రూపులలో అనుచిత వ్యాఖ్యలు, మెసేజ్‌లు

### - చెన్నూరు వెంకటేశ్వర్లుపై కేసు నమోదు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆయన మాతృమూర్తి బొజ్జల బృందమ్మ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వాట్సాప్ మెసేజ్ లు పంపే చెన్నూరు వెంకటేశ్వర్లపై శ్రీకాళహస్తి పట్టణం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. చెన్నూరు వెంకటేశ్వర్లు ప్రతినిత్యం వాట్సప్ గ్రూపులలో మతిలేని వ్యక్తి లాగా గ్రూపులలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు పై అసభ్యంగా సభ్య సమాజం తల దించుకునే విధంగా వాట్సప్ గ్రూపులలో మెసేజ్లు పంపుతాడు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువనేత నాగమల్లి దుర్గాప్రసాద్ నేతృత్వంలో పార్టీ నాయకులు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేశారు. విలేఖరి వెంకటేశ్వర్లు గత కొంతకాలంగా అవాస్తవాలు వాట్సప్ గ్రూపులలో టైప్ చేసి పంపుతూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పరువు ప్రతిష్ఠలను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వార్తలు అసత్యమని తెలిసినా మళ్లీ మళ్లీ ప్రచురిస్తూ, ప్రజల్లో ఎమ్మెల్యేని ఆయన కుటుంబ సభ్యులను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల ఎమ్మెల్యే మాతృమూర్తి బొజ్జల బృందమ్మపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్ర ఆగ్రహానికి కారణమైందని తెలిపారు. ఈ సందర్భంగా నాగమల్లి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, విలేఖరి అంటే సమాజంలో జరుగుతున్న మంచి చెడులను ప్రజల ముందుకు తీసుకెళ్లాలి. కానీ విలేఖరి అన్న పేరుతో వ్యక్తిగత దూషణలు చేయడం, అవాస్తవాలను వాస్తవాలుగా ప్రచారం చేయడం ఏమాత్రం సమంజసం కాదు అని అన్నారు. ఇలాంటి బాధ్యతారహిత రాతలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్నలి ప్రతాపరెడ్డి టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాదర్ భాష ,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షఫీ,మైనారిటీ ప్రెసిడెంట్ టౌన్ అబ్దుల్ కరీం,వజ్రం కిషోర్, వినయ్, బాలాజీ, ఖాదర్, బుజ్జీ, ఆర్ముగం, ప్రతాప్, మురళి, తదితరులు పాల్గొన్నారు.



## యువ శక్తిని ప్రోత్సహించే విధంగా కేంద్ర బడ్జెట్

### - బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** యువ శక్తిని ప్రోత్సహించే విధంగా కేంద్ర బడ్జెట్ దేశం లోని యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉద్యోగ కల్పన, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశానికి దిశానిర్దేశం చేసే విధంగా ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ అన్నారు. యువశక్తిని ప్రోత్సహించేలా, మునుపెన్నడూ లేని విధంగా దేశ ఆర్థిక ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లే బడ్జెట్‌గా దీనిని అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌పై సోమవారం చిత్తూరు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, బడ్జెట్ ప్రోగ్రాం ఇన్చార్జ్ కొల్లా చిట్టిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జల్లి మధుసూదన్ మాట్లాడుతూ దేశంలో యువతే ప్రధాన బలం అన్న విషయాన్ని గుర్తించి, ఉద్యోగ కల్పనకు పెద్దపీట వేసిన బడ్జెట్ ఇదన్నారు. నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించేలా బడ్జెట్ రూపకల్పన జరిగిందని తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం




వేగంగా అభివృద్ధి దిశగా సాగుతోందని, ఈ బడ్జెట్ ఆ ప్రయాణానికి మరింత బలాన్ని చేకూర్చిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఆర్థిక క్రమశిక్షణతో పాటు సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ రూపొందించిన బడ్జెట్ ఇదన్నారు. ఈ సమావేశంలో బీజేపీ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ సి బాబు, మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోహన్ నాయుడు, సెంట్రల్ మండలాధ్యక్షులు జి షణ్ముగం, నార్త్ మండల అధ్యక్షులు లితీష్ కుమార్, రామభద్ర, రాజేంద్ర, రెడ్డి మస్తాన్, హేమంత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న టీమ్ ఇండియా ఫీల్డింగ్ కోచ్ దిలీప్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని టీమ్ ఇండియా ఫీల్డింగ్ కోచ్ దిలీప్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో భారత ఫీల్డింగ్ కోచ్ దిలీప్ స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడుతూ న్యూజిలాండ్ సిరీస్ విజయం తర్వాత తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది. వరల్డ్ కప్ ముందు దైవదర్శనం చేసుకోవాలని వచ్చాను. న్యూజిలాండ్ టీ20 సిరీస్ మాకు చాలా బాగా కలిసొచ్చింది,



బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ అన్ని విభాగాల్లో అద్భుతంగా రాణించాం. టీ20 వరల్డ్ కప్‌కు టీమిండియా సన్నద్ధత చాలా బాగుంది, ప్రస్తుత జట్టు చాలా పటిష్టంగా ఉంది. ఇషాన్ కిషన్ బ్రేక్ తర్వాత వచ్చి తన సత్తా చాటాడు, జట్టులో ఆరోగ్యకరమైన పోటీ ఉండటం శుభపరిణామం. కెప్టెన్, కోచ్‌లకు జట్టు కూర్పు విషయంలో మంచి ఆప్షన్లు ఉన్నాయి, ఈసారి కప్పు గెలుస్తామన్న నమ్మకం ఉంది.

# రెండు రోజులలో ఫీజులు తగ్గిస్తాం

**-ఎట్టకేలకు దిగివచ్చిన ఎస్వీయూ అధికారులు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూలో బీఈడీ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫీజులు తగ్గించాలని కోరుతూ పరిపాలనా భవనం ఎదుట రెండు రోజుల పాటు ధర్నా నిర్వహించారు. సోమవారం వీసీ చాంబర్ ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. అనంతరం రెక్టార్ అప్పారావును కలిసి వినతిపత్రం అందజేశారు. బీఈడీ ఫీజల విషయంలో ఈసీ సమావేశంలో చర్చించి రెండు రోజులల్లో తగ్గించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థులు నిరసన కార్యక్రమాన్ని విరమించారు. అనంతరం ఎస్ఎఫ్ఎ నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 10 శాతం చొప్పున ఫీజులు పెంచుతూ విద్యార్థులపై భారం మోపడం అన్యాయమని, ఇకపై ఇలాంటి నిర్ణయాలను సహించబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో ఏ యూనివర్సిటీలో లేనివిధంగా ఎస్వీయూలో మాత్రమే బీఈడీ పరీక్ష ఫీజులు రూ. 2118లు వసూలు చేయడం దారుణమని విమర్శించారు. రెక్టార్ ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కో-కన్వీనర్ అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్, యూనివర్సిటీ కార్యదర్శి నరసన్నతో పాటు నాయకులు మహేష్ బాబు, తిప్పేస్వామి, మణి, అంజి, బాష, ప్రకాష్, లక్ష్మీ, పెద్ద సంఖ్యలో బీఈడీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 17నుంచి అంబేద్కర్ ఓపన్ వర్సిటీ డిగ్రీ పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** అంబేద్కర్ ఓపన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ చేస్తున్న విద్యార్థులకు ఈనెల 17వ తేదీ నుంచి పరీక్షలు నిర్వహించనున్నట్లు వర్సిటీ రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లికార్జున రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వర్సిటీ నుంచి షెడ్యూల్ విడుదలైనట్లు ఆయన పేర్కొన్నారు. డిగ్రీ థర్డ్ ఇయర్ 5వ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 17 నుంచి 22వరకు, సెకండ్ ఇయర్ థర్డ్ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 24 నుంచి వచ్చేనెల 2వ తేదీవరకు, ఫస్ట్ ఇయర్ ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలు వచ్చేనెల 4వ తేదీ నుంచి 10వ తేదీవరకు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. పరీక్షల షెడ్యూల్ ను ఇప్పటికే విద్యార్థులకు తెలియజేశామన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్ కు 179మంది గైర్హాజరు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ రెండవ రోజు పరీక్షకు 179 మంది గైర్హాజరైనట్లు ఆర్ఎఓ రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 90 పరీక్షా కేంద్రాలలో జరిగిన ప్రాక్టికల్స్ కు 5275మంది గాను 5177 మంది విద్యార్థులు, మధ్యాహ్నం 90 కేంద్రాలలో జరిగిన పరీక్షకు 4661మందికి గాను 4580 మంది హాజరయ్యారని తెలియజేశారు. రెండవ రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు.

## బాలుర గురుకుల ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ

**- గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు నారాయణస్వామి**



**బిఎన్ కండ్రిగ, మేజర్న్యూస్:** సత్యవేడు జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశానికి, 6,7 8 తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహించడానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను సమర్పించుకోవాలని స్థానిక బాలుర గురుకుల పాఠశాల ప్రధానఆచార్యులు నారాయణస్వామి పేర్కొన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతి ప్రవేశానికి, అలాగే 6,7,8 తరగతులలో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం ప్రవేశ పరీక్షలు జరుగుతుందన్నారు.ఇందు నిమిత్తం అభ్యర్థులు వారి దరఖాస్తులను హెచ్ టి టి పి ఎస్:// ఎం జె పి ఏ పి.బి సి డబ్ల్యు ఆర్ ఇ ఐ ఎస్. ఏపీసిఎఫ్ ఎస్ఎస్.ఐఎన్/ వెబ్ సైట్లో వెళ్లి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించుకోవాలని ఆయన వివరించారు.ఐదవ తరగతి ప్రవేశానికి గాను ప్రవేశ పరీక్ష 2026 ఏప్రిల్ 12 వ తేదీ,బ్యాగ్లాగు ప్రవేశాలకు గాను ఏప్రిల్ 19వ తేదీ జరుగుతుందన్నారు. మరింత సమాచారం కోసం 7893306450, 7989369198 మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ఎంజీఎం స్కూల్ లో ఆండ్రాయిడ్ రోబోటిక్స్ క్విజ్ పోటీలు

**- ఎంజీఎం డైరెక్టర్ గుడ్లూరు మయూర్**



**శ్రీకాళహస్తి, మేజం న్యూస్:** శ్రీకాళహస్తి ఎంజీఎం స్కూల్ లో ఆండ్రాయిడ్ రోబోటిక్స్ లో నేషనల్ లెవెల్ లో క్విజ్ కాంపిటీషన్ ఫలితాల్లో ప్రైమరీ క్యాటగిరీ లో 4 క్లాస్ టీమ్ ఐదుగురువిన్నర్స్ 5 క్లాస్ టీమ్ ఐదుగురు రన్నర్స్, అదేవిధంగా మిడ్ క్యాటగిరిలో 6 క్లాస్ టీమ్ ఐదుగురు విన్నర్స్ 7 క్లాస్ 5 మంది రన్నర్స్, హయ్యర్ కేటగిరీలో 9 క్లాస్ టీమ్ ఐదుగురు విన్నర్స్ 8 క్లాస్ టీమ్ ఐదుగురు రన్నర్స్ సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన వీరు అందరూ చెన్నైలో జరగబోయే నేషనల్ లెవెల్స్ లో 300 స్కూల్ తో కలిపి వీరికి క్విజ్ కాంపిటీషన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ మా స్కూల్ నుండి 30 మంది విద్యార్థులు ఆండ్రాయిడ్ రోబోటిక్ లో సెలెక్ట్ అయ్యి చెన్నైలో నేషనల్ లెవెల్ లో జరుగు దాదాపు ఇండియా వైడ్ 300 స్కూల్స్ పాల్గొనబోయే విద్యార్థులతో పోటీ పడుతున్నందుకు సంతోషంగా ఉందని విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ ఇంకా మరెన్నో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యే విధంగా మా స్కూల్ విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చి దిద్దుతున్నందుకు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్, ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేకేసి విద్యా సంస్థపై చర్యలు తీసుకోవాలి

**- సిబిసిడితో దర్యాప్తు చేపట్టాలని విద్యార్థి సంఘాలు కలెక్టర్ కు ఫిర్యాదు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** అనారోగ్యంతో మృతి చెందిన విద్యార్థినిపై మానవత్వం లేకుండా ప్రవర్తించిన కేకేసి విద్యా సంస్థపై కఠిన చర్యలతో పాటు జరిగిన సంఘటనపై సిబిసిడితో కమిటీని నియమించి దర్యాప్తు చేపట్టాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. విద్యార్థిని మృతి సంఘటనపై స్పందించిన విద్యార్థి సంఘాల నేతలు సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కు ఫిర్యాదు చేశారు. పుత్తూరు పట్టణంలోని కేకేసి విద్యాసంస్థలో కేరళకు చెందిన నివ్య అనే విద్యార్థిని బీఎస్సీ నర్సింగ్ థర్డ్ ఇయర్ చదువుతోంది. అయితే అనారోగ్య సమస్యలతో శనివారం రాత్రి మృతి చెందిన కనీసం మానవత్వం లేకుండా స్విమ్స్ హాస్పిటలో రాత్రంతా విద్యార్థులు విద్యార్థులు మృతిదేహాన్ని తమ సొంత ఊరికి తీసుకెళ్లేందుకు అంబులెన్స్ కోసం చందాలు వేసుకుని తరలించాలని వాపోయారు. తమ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని మృతి చెందితే కనీసం యాజమాన్యం సహకరించుకోవడం అత్యంత బాధాకరమన్నారు. 4 సంవత్సరాలలో కేకేసి విద్యా సంస్థకు విద్యార్థిని నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేసి చనిపోతే బాధ్యత లేకుండా ప్రవర్తించడం దారుణం అన్నారు. కేకేసి విద్యా సంస్థలు ఒకే బిల్డింగ్లో అనేక యూనివర్సిటీకి సంబంధించి ఎంబీఏ బీఎస్సీ నర్సింగ్ లా కళాశాల మెడికల్ కోర్సులు చూపిస్తూ సరైన వసతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఆర్థిక దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఇదే విషయంపై ఎస్వీ యూనివర్సిటీ అధికారులకు గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసిన యూనివర్సిటీ అధికారులు ఎంతవరకు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేకేసి విద్యా సంస్థపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వివరించారు. ఎపి స్టూడెంట్స్ జెఎసి రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమలేష్, జెఎసి జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్, రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జ్యోతి ప్రకాష్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

## ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ దోహదం

**- శ్రీకాళహస్తి ఎంఈఓ భువనేశ్వరి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఆర్పీబిఎస్ ఉన్నత పాఠశాలలో నేటి నుండి 8 వతేదీ స్కౌట్స్ అడ్వాన్స్ స్కౌట్స్ మాస్టర్ శిక్షణ ప్రారంభమయ్యింది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ఎంఈఓలు భువనేశ్వరి, బాలయ్య ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో దోహదం పడుతుందని అన్నారు. ప్రతి పాఠశాలలో స్కౌట్, గైడ్ యూనిట్లు విధిగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సేవ భావం పెంపొందేల కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం తీగల వెంకటయ్య, జిల్లా కమిషనర్లు మునేందర్ రెడ్డి, టి. రమేష్ బాబు, జిల్లా సెక్రెటరీ ఇంచార్జ్ విజయ్ కుమార్, జిల్లా శిక్షణాధికారి జి వెంకటేశ్వర్లు లీడర్ రాష్ట్ర పరిశీలకులు డిఎల్ నారాయణ, యూత్ చైర్మన్ షేక్ అజారుద్దీన్, డిఓసి ఏ వెంకటేశ్వర్లు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## సత్యవేడులో విస్తృతంగా వాహనాల తనిఖీలు

**బి ఎన్ కండ్రిగ, మేజర్న్యూస్:** సత్యవేడులో స్థానిక పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు.సోమవారం సత్యవేడు టు వరదయ్యపాలెం మార్గంలో నీలితొట్టికండ్రిగవద్ద అడిషనల్ ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి బృందం వాహనాలను తనిఖీ చేశారు.ఈ నేపథ్యంలో వాహనాలకు సంబంధించిన రికార్డులను,డ్రైవింగ్ లైసెన్స్ వంటివి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్సై లావణ్య మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలి అన్నారు.అలాగే త్రిబుల్ రైడింగ్ చట్ట విరుద్ధమన్నారు. మొబైల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపకూడదు అన్నారు.రోడ్డు నిబంధనలు తూచా తప్పకుండా అనుసరిస్తూ వాహనాలు నడపాలని ఆమె కోరారు.అలాగే వాహనాలు సంబంధించిన రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా వాహనదారులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

## కోదండ రాముని పేటోత్సవంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలోని కూపూచంద్ర పేట గ్రామంలో నిర్వహించిన శ్రీ కోదండ రాముని పేటోత్సవంలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరయ్యారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆయన ఆలయం వద్దకు వెళ్లగానే స్థానిక పార్టీ నాయకుడు తులసీ రామిరెడ్డి సాదరంగా ఆహ్వానించి దైవ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయం వద్ద ఆయన చేత భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏడవ అంతర్జాతీయ స్థాయి రోబోటిక్ పోటీలలో మదర్ తెరిసా విద్యార్థుల ప్రతిభ

**పలమనేరు మేజర్ న్యూస్ :** చెన్నై విట్ విశ్వవిద్యాలయం నందు నిర్వహించబడిన ఏడవ అంతర్జాతీయ స్థాయి రోబోటిక్ పోటీలలో మదర్ తెరిసా పాఠశాల తరపున ఆరుగురు విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా 8వ తరగతి విభాగం నుండి డి. ప్రణితి ప్రధమ బహుమతి ఆర్. సతీష్ రెడ్డి ద్వితీయ బహుమతులు ఎస్. చరణ్, చరణ్ కుమార్ తృతీయ బహుమతులు, ఏడవ తరగతి విభాగం నుండిసి. జయశ్రీ ఎం సాయి వీక్షిత రెడ్డి తృతీయ బహుమతులు సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ డేవిడ్, బర్క్ మన్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలలో తమ పాఠశాల టెక్నాలజీ శాస్త్ర రంగంలో విద్యార్థులను ఉత్తముగా తీర్చిదిద్దే విధంగా తమ పాఠశాల అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు.

## ముక్కోటి శివాలయం చైర్మన్ ఇందు మౌళిరెడ్డికి అభినందనలు



**తిరుపతి, మేజర్ న్యూస్:** తొండవాడ ముక్కోటి శివాలయంకు వంశపార్యపరంగా చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఇందు మౌళి రెడ్డిని సోమవారం తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి కలసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో పులిగోరు మురళీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ముక్కోటి చైర్మన్ గా గత దశాబ్దాల కాలంగా వంశపార్యపరంగా ఇందు మౌళి రెడ్డి కుటుంబ సభ్యులే చైర్మన్ గా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. చైర్మన్గా నియమితులైన ఇందు మౌళి రెడ్డి తనకు బల్యమిత్రుడని, వారి కుటుంబం వంశపారపరంగా శివాలయం అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో పురాతనమైన ముక్కోటి శివాలయం వారి నాయకత్వంలో మరింత అభివృద్ధి చెంది భక్తులకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ప్రగాఢ విశ్వాసాన్ని తెలియజేశారు. ఆయనకు వారి కుటుంబ సభ్యులకు ఆ హరహర మహాదేవుడు శివుడి ఆశీస్సులు ఎప్పుడూ ఎల్లప్పుడూ ఉండాలని కోరామన్నారు. ఇందు మౌళి రెడ్డి ని కలిసిన అభినందించిన వారిలో సత్యవేడు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యక్రమాల ఇన్చార్జ్ శంకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,తొండవాడ చంద్రమౌళి రెడ్డి,సుభాష్, దినకర్ రెడ్డి, గంగమ్మ గుడి మాజీ బోర్డు మెంబర్ గంజి సుధాకర్ రెడ్డి లు ఉన్నారు.

## రొంపిచెర్ల క్రాస్ లో స్కూటర్ చోరీ

**రొంపిచెర్ల మేజర్న్యూస్:** రొంపిచెర్ల క్రాస్ రోడ్డులో స్కూటర్ చోరీకి గురైన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. రొంపిచెర్ల గ్రామపంచాయతీ, సంతబజారు వీధికి చెందిన జి. శ్రీనివాసులు రంగంపేటలోని మోహన్ బాబు యూనివర్సిటీలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ నిమిత్తం జనవరి 31వ తేదీ ఉదయం రొంపిచెర్ల క్రాస్ రోడ్డులోని జాఫర్ మెకానిక్ షాప్ ఎదుట తన హోండా షైన్ ఏపీ 03 సీఎఫ్ 5769 స్కూటర్ ను పార్క్ చేసి విధులకు వెళ్లినట్లు తెలిపారు. విధులు ముగించుకొని రాత్రి రొంపిచెర్ల క్రాస్లో స్కూటర్ ఉంచిన చోటు చూడగా స్కూటర్ కనిపించలేదని తెలిపారు. వెంటనే చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఎక్కడ కనపడలేదని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు స్కూటర్ను దొంగలించి ఉంటారని అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## మొక్కలు నాటారు.. నీరు పోయడం మరిచారు..!



**కుప్పం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి కుప్పం పర్యటన సందర్భంగా అధికారులు కుప్పం – కంగుంది మార్గంలో రోడ్డు ప్రక్కన మొక్కలు నాటారు.అయితే తదనంతరం మొక్కల సంరక్షణను మర్చిపోయారు.నాలుగు, ఐదు రోజులుగా మొక్కలకు నీరు లేకపోవడంతో మొక్కలు ఎండిపోతున్నాయి. దీనికి తోడు అటుగా వెళ్ళే మేకలు, గొర్రెలు సైతం ఈ మొక్కలను తినేయడమో.. తుంచేయడమో జరుగుతుంది.ఒక మంచి ఆశయంతో మొక్కలు నాటిన అధికారులు వాటిని సంరక్షించాలని ప్రజలు పేర్కొంటున్నారు.

## గ్రూప్ వన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయిన కృష్ణవేణికి సన్మానం



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** గ్రూప్ వన్ లో సెలెక్ట్ అయిన ఎస్ఆర్ పురం మండలం జిఎంఆర్ పురం పంచాయతీ వడ్డీకండిగ గ్రామానికి చెందిన కృష్ణవేణిని ఎస్ఆర్ పురం జనసేన పార్టీ తరఫున ఘనంగా సన్మానించి సత్కరించి కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదివి ఇలాంటి ఉన్నత స్థానానికి ఎదిగినటువంటి కృష్ణవేణి ఎస్ఆర్ పురం మండలానికి వన్నెతెచ్చిందని వారు తెలిపారు. ఇలా మండలంలోని నిరుద్యోగులు ఆమెను ఆదర్శంగా తీసుకొని ఇలాంటి ఉన్నతమైన ఉద్యోగాలు పొందాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పుల్లూరు సర్పంచ్ భవ్య పవన్ జనసేన మండల పార్టీ అధ్యక్షుడు చిరంజీవి మండల ఉపాధ్యక్షులు చార్లెస్ సురేష్ హరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేడి నీటిలో పడి చిన్నారి మృతి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వేడి నీళ్లలో పడి చికిత్స పొందుతూమూడేళ్ల చిన్నారి మృతి చెందిన సంఘటన వెదురుకుప్పం మండలం పాత గుంటలో జరిగింది. స్థానికుల కథనం మేరకు పాత గుంట గ్రామంలోని అరుణ్ కుమార్, సూర్య లహరి దంపతుల చిన్నారి మధు శ్రీ (3) వేడి నీళ్లలో పడింది. దీంతో చిన్నారికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి తల్లిదండ్రులు వేలూరు లోని సిఎంసి ఆసుపత్రికి తరలించారు. చిన్నారి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. చిన్నారి మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రభుత్వం పరంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరారు.

## బాల్ బ్యాట్మెంటన్ పోటీలో విద్యార్థిని ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తమిళనాడు వేదికగా జరిగిన జాతీయస్థాయి బాల్ బ్యాట్మెంటన్ 9వ ఫెడరేషన్ నేషనల్ పోటీలలో ఏపీ మహిళా జట్టు అత్యుత్తమ ప్రదర్శనతో మూడవ స్థానం కైవసం చేసుకుంది. ఇందులో పాల్గొన్న మహిళ వర్సిటీ విద్యార్థిని పి రమ్య ఉత్తమ ప్రదర్శన కనబరచి పతకం కైవసం చేసుకున్నట్లు వ్యాయామ విభాగధిపతి ప్రో.జి.సరోజినీ తెలిపారు. ఈ సందర్భంగా మహిళా వర్సిటీ వీసీ ప్రో.ఉమ వన్నేం, రిజిస్ట్రార్ ప్రో.ఉష విద్యార్థిని అభినందించారు. మరిన్ని పథకాలు సాధించి యూనివర్సిటీకి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## శివయ్య సేవలో హిమాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నకు హిమాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి వచ్చారు. వారికి ఆలయ అధికారులు సాదరంగా ఆహ్వానించి అంతరాలయం దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## యువజనోత్సవాలలో ఎస్ జీఎస్ విద్యార్థుల ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఢిల్లీ వేదికగా వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా



ఇటీవల సెట్విన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి యువజనోత్సవాలలో ఎస్జీఎస్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపి బహుమతులు, ప్రశంసాపత్రాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ బి సత్యనారాయణ, అధ్యాపకులు ఘనంగా అభినందించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగిన నృత్య పోటీలలో కళాశాల విద్యార్థులు జానపత నృత్య పోటీల విభాగంలో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మాదన్న, అధ్యాపకులు కొండలరావు, డాక్టర్ కోటీశ్వరయ్య, ఉదయ్, జగదీష్ కుమార్, చంద్రయ్య, భాస్కరన్, శివకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుపరిపాలనతోనే పంచాయతీల అభివృద్ధి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సుపరిపాలనతోనే పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని వెదురు కుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తమిళనాడు రాష్ట్రంలోని ఎస్ ఐ ఆర్ డి శిక్షణ కేంద్రంలో నాలుగు రోజులపాటు జరిగిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజర



య్యారు. రాయలసీమ జిల్లాలో పనిచేస్తున్న 30 మంది, కోస్తా ఆంధ్రా జిల్లాలో పనిచేస్తున్న 34 మంది, శ్రీకాళహస్తి, బాపట్ల విస్తరణ శిక్షణ కేంద్రం నుండి 64 మంది ఎంపీడీవోలు పాల్గొన్నారు. తమిళనాడు రాష్ట్రంలో అమలవుతున్న పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను వారు పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపంచాయతీలు నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల అమలు, గ్రామ పంచాయతీల స్వంత ఆదాయ వనరులు, టాక్స్ కలెక్షన్, పారిశుద్ధ్యం, సంపద తయారీ కేంద్రాలు, గ్రామ సభలు, గ్రామ పంచాయతీ సమావేశాలు, వి బి జి రాంజీ ఉపాధి హామీ పథకం, చెత్త సేకరణ, ఎస్డబ్ల్యూ పిసి, కార్యాలయాల పనితీరు, రికార్డుల నిర్వహణ, స్వయం సహాయ బృందాలచే స్వయం ఉపాధి పథకాల అమలు, గార్మెంట్ తయారీ, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ నిర్వహణ, పంచాయతీలలో గ్రంథాలయాల నిర్వహణ, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, గ్రే వాటర్ మేనేజ్మెంట్, ప్లాస్టిక్ రహిత గ్రామాలు, స్వయం సమృద్ధి గల పంచాయతీలను సుపరిపాలన కార్యక్రమాలను ఎంపీడీవో అధికారుల బృందం పరిశీలించారు. కార్యక్రమంలో తమిళనాడు ఎస్ ఐ ఆర్ డి కమిషనర్ డాక్టర్ ఆనంద్ కుమార్, డైరెక్టర్ మందిర్ చలం, జాయింట్ డైరెక్టర్ వీరేశం, ఎస్ ఐ ఆర్ డి గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, బ్లాక్ డెవలప్మెంట్ అధికారులు, తమిళనాడు ఎస్ ఐ ఆర్ డి ఫ్యాకల్టీ సభ్యులు అరవింద్, యువరాజ్, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండల కేంద్రంలో ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఆర్ పురం



మండలం పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు పాల్గొన్నారు.. ఎస్ఆర్ పురం మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ చొరవతో 23 పంచాయతీలో ఈ సైకిల్ లబ్ధిదారులకు సైకిళ్లు మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు అందించారు . ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గంధమునే విజయశంకర్ నాయుడు మాట్లాడుతూ ఈ సైకిల్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పరచుకుందాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం పొల్యూషన్ లేని సమాజాన్ని నిర్మించుకుందామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వనజ తాసిల్దార్ లోకనాథ పిల్లై ఏపిఎం రోజా ఏవో మురళీమోహన్, సీనియర్ అసిస్టెంట్ బాలాజీ, మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు,బాలాజీ నాయుడు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తరుగు పూర్ణిమ బాబు క్లస్టర్ ఇన్చార్జి బాబు నాయుడు జలంధర్ నాయుడు,మాజీ సర్పంచ్ కుప్పయ్య జగదీష్, లోకేష్ జనసేన నాయకులు చందు తదితరులు పాల్గొన్నారు.

## అధికార మదంతో దాడులు.. బాధితులపైనే కేసులు



**తడ, మేజర్‌న్యూస్:** ప్రతిపక్ష వైయస్ఆర్‌సీపీ నాయకులపై కూటమి నేతలు దాడులు చేసి చివరకు బాధితులపైనే కేసులు పెట్టే వికృత రాజకీయ క్రీడ రాష్ట్రంలో సాగుతోందని, ఇతరులకు ఏ భాష మాట్లాడాలో నీతులు చెప్పే అధికార పార్టీ నాయకులే నీతిబాహ్యంగా ప్రవర్తిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బోలింగాలపాడు జయకుమార్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని తడలో సోమ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పుట్టుకపై నీచ వ్యాఖ్యలు చేసిన చంద్రబాబుకు ఇతరులు ఎలా మాట్లాడాలన్నది నిర్దేశించే నైతిక హక్కు లేదన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబుపై జరిగిన దాడి నుంచి జోగి రమేష్ ఇంటిపై పెట్రోల్ బాంబులతో జరిగిన దాడి వరకూ అన్నీ పక్కా ప్రణాళికతో, టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచే రూపొందిన వ్యూహంలో భాగమేనని విమర్శించారు. తిరుమల లడ్డూల తయారీలో వాడిన నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందన్న చంద్రబాబు ఆరోపణలు సీబీఐ సిట్ నివేదికతో పచ్చి అబద్ధమని తేలినా రాజకీయ లబ్ధి కోసం ఫ్లెక్సీలు, హోర్డింగులతో దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. లోకేష్ తోడల్లుడికి చెందిన గీతం కాలేజీకి వేల కోట్ల విలువైన భూములు కట్టబెట్టడం, ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి ఆరోపణలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరగడంతో దృష్టి మళ్లించేందుకే వైయస్ఆర్‌సీపీ నేతల ఇళ్లపై దాడులు చేస్తున్నారని చెప్పారు. ఎంత భయపెట్టినా, ఎంత అక్రమ కేసులు పెట్టినా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, మోసాలు, అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వైయస్ ఆర్‌సీపీ వెనక్కి తగ్గదని, ఇలాంటి దాడులకు తగిన మూల్యం చెల్లించే రోజు తప్పకుండా వస్తుందని జయకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలోశ్రీ కొండ మల్లీ శ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీశ్వర స్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.సోమవారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి భక్తులు పాలాభిషేకం తో పాటుఅభిషేక పూజలు చేశారు. ప్రత్యేక పూజలు అభిషేక పూజలు, పుష్పాలంకరణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామినిభక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివ అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. అనంతరం అష్ట శివ లింగ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు .కార్యనిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరానికి కృషి

ఐరాల , (మేజర్ న్యూస్) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రజలకు ప్రతి రోజు ప్రజలకు అందు



బాటులో ఉండి సమస్యలు పరిష్కారం చేస్తున్నామని ఐరాల మండల తహాశీల్దార్ యం.లోకేశ్వరి వెల్లడించారు. గతనెల 29 వతేది గురువారం నేటి తెలుగు జాతీయ దినపత్రిక సూర్య పత్రికలో ఐరాలలో అందుబాటులో లేని అధికార్లు అనే శీర్షిక వెలువడిన సంగతి తెలిసిందే . ఈశీర్షికను ఐరాల స్పందించినారు. ఈసందర్భంగా తహాశీల్ధార్ మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో స్వీకరించిన ఫిర్యాదులు లలో మాపరిధిలో ఉన్న ఫిర్యాదులు స్థితిని బట్టి ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నామని అన్నారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో సమావేశాలు, పి. జి ఆర్ ఎస్ అర్జీలు పరిష్కారానికి గ్రామాలను సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కారం చేసే రోజులుమినహా, మిగిలిన రోజులు ఉదయం నుంచి తమ విధులకు హాజరై సాయంత్రం 7 గంటల వరకు తనవంతు సేవలు అందిస్తున్నామన్నారు. ప్రతి సోమవారం ఐరాల మండల తహశీల్ధార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో వచ్చిన ప్రతి ఫిర్యాదును సున్నంగా పరిశీలించి పరిష్కారం చేసినట్లు చెప్పారు.

## వీఆర్ఏల రాష్ట్ర మహాసభలకు అనుమతివ్వండి

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** ఏపీ జెఏసీ అమరావతి నాల్గవ మహాసభలకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ తహసీల్దార్ కిరణ్ కుమార్ కు వీఆర్ఏల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణ ఆధ్వర్యంలో వీఆర్ఏలు



వినతిపత్రం సమర్పించారు. జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విశ్రాంత, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏపీ జేఏసీ పనిచేస్తుందన్నారు. ఉద్యోగులంతా కలిసి జేఏసీ అమరావతి నాల్గవ రాష్ట్ర మహాసభలను నిర్వహించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీఆర్ఏలు అందరూ కలిసి ఈనెల 6, 7 తేదీలలో జరిగే రాష్ట్ర మహాసభలలో పాల్గొనేందుకు వెళ్లాలన్నారు. దీనిలో భాగంగా రెండు రోజులపాటు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు నజీర్ సాహెబ్, ఇర్ఫాన్ అలీ, దాము, నరేష్, ధనశేఖర్, శిరీష, మల్లిక, వెంకటరమణ, విశ్వనాథం, రాజన్న, రామచంద్ర, వెంకట నాగులు, వాసు పాల్గొన్నారు.

# కార్మికుల భద్రత, ఆరోగ్య రక్షణపై లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ

**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** పారిశ్రామిక రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల భద్రత, ఆరోగ్య రక్షణపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సోమవారం లోక్‌సభలో ప్రశ్నించారు. వృత్తిపరమైన భద్రత, హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్--2020 అమలులో కార్మికుల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలపై, ముఖ్యంగా నిర్మాణ రంగం, గనులు, కాంట్రాక్ట్ కార్మికులు వంటి ప్రమాదకర రంగాల్లో భద్రతా ఏర్పాట్లపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయమంత్రి శోభా కరంద్లాజే సమాధానం ఇస్తూ, 13 కేంద్రకార్మిక చట్టాలను కలిపి ఈ కొత్త కోడ్ తీసుకొచ్చామని తెలిపారు. దీని వల్ల చట్టాలు సులభంగా మారి, అన్ని రంగాలకు ఒకే విధమైన భద్రతా నిబంధనలు అమలులోకి వస్తాయని చెప్పారు. 10 మంది లేదా అంత కంటే ఎక్కువ కార్మికులు పనిచేసే సంస్థలకు ఈ కోడ్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. కార్మిక వ్యవహారాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి బాధ్యత కావడంతో, కోడ్ అమలులో రెండింటికీ స్పష్టమైన బాధ్యతలు కేటాయించామని తెలిపారు. ఈ కోడ్ అమలుకు సంబంధించిన



ముసాయిదా నిబంధనలను 2025 డిసెంబర్ 30న విడుదల చేసి, సంబంధిత వర్గాల అభిప్రాయాలు కోరినట్లు చెప్పారు. కోడ్ అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలతో సమావేశాలు నిర్వహిస్తున్నామని, వివి.గిరి నేషనల్ లేబర్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా రాష్ట్ర అధికారులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఆన్‌లైన్ శిక్షణ కూడా అందుబాటులో ఉందని చెప్పారు. ఉద్యోగ ప్రదేశాల్లో భద్రతా నిబంధనలు పాటించడం, భద్రతా ఆడిట్లు నిర్వహించడం, ప్రమాదాలు జరిగితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వడం యజమానుల బాధ్యతగా ఈ కోడ్‌లో స్పష్టంగా పేర్కొన్నామరు. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు, శిక్షలు విధించే అవకాశం కూడా ఉందని కేంద్రం స్పష్టం చేసింది. కార్మికులప్రాణాలు, ఆరోగ్యం కాపాడటమే లక్ష్యంగా ఈ కోడ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరంఉందని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న భారత మహిళలఅంధుల క్రికెట్ జట్టు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని భారత మహిళా టి20 ప్రపంచ కప్ విజేత అంధుల క్రికెట్ జట్టు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో భారత మహిళల క్రికెట్ జట్టు స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల టీం కెప్టెన్ దీపిక మీడియాతో మాట్లాడుతూ తొలి టి20 ప్రపంచ కప్ గెలిచి చరిత్ర సృష్టించాం. దేశానికి కప్ అందించడం ఎంతో గర్వంగా ఉంది. హర్మన్‌ప్రీత్ కౌర్ టీమ్ స్ఫూర్తితోనే మేము ప్రపంచ కప్ సాధించాం. శ్రీవారి దర్శనం చాలా బాగా జరిగింది, తిరుమలలో మాకు అద్భుతమైన ఆతిథ్యం లభించింది. మా ఆలనాపాలనా దగ్గరుండి చూసుకున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుకి ప్రత్యేక కృతజ్ఞతలు. మాకు అండగా నిలిచిన ఆంధ్రా, కర్ణాటక ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు.

# రేపు శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 4వ తేదీ కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడంఆనవాయితీ. ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 17వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం విదితమే. బుధవారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం, అలంకారము,శుద్ధి నిర్వహిస్తారు. ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 3గంటల వరకు కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఈ కారణంగా ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8గంటల వరకు భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు.

**కపిలేశ్వరస్వామివారి ఆలయ ప్రాశస్త్యం**

శ్రీకపిలేశ్వరస్వామి వారి ఆలయంలోని శివుని విగ్రహాన్ని కపిలమహాముని ప్రతిష్ఠించినందుకు ఈ తీర్థానికి కపిలతీర్థం అని పేరు వచ్చింది. ఈ ఆలయం తిరుమల కొండకు దిగువ భాగాన ఒక గుహను ద్వారంగా చేసుకుని గుహాలయంగా విరాజిల్లుతూ ఉంది. కొండనుంచి జాలువారే నీళ్లు నేరుగా ఈ కపిలతీర్థ పుష్కరిణిలో పడుతుంది. కాబట్టి ‘కపిలతీర్థం’ అని పిలువబడుతుంది. దీనినే ‘ఆళ్వార్ తీర్థం’ అని కూడా పిలుస్తారు. ఈ ఆలయం ముందు ఒక పెద్ద రాతి నంది విగ్రహం శివుడికి ఎదురుగా భక్తులకు దర్శనమిస్తుంది. ఇక్కడి స్థలపురాణం ప్రకారం, కపిలముని ఇక్కడ తపస్సు చేసి



నప్పుడు శివ-పార్వతులు అతని తపస్సుకు మెచ్చి ఇక్కడ ప్రత్యక్షమయ్యారట. ఇక్కడ ఉన్న శివలింగం ‘స్వయంభు’ అని చెప్పబడుతున్నది. కపిలేశ్వరస్వామి ఆలయం దగ్గరలో నమ్మాళ్వార్ గుడి కూడా ఉంది. కనుక ఈ తీర్థాన్ని ‘ఆళ్వార్ తీర్థం అంటారు. ఈఆలయంలో కపిలేశ్వరస్వామి ఆలయంతోపాటు కామక్షమ్మవారిఆలయం, వినాయకస్వామిఆలయం, సుబ్రహ్మణ్యస్వామి ఆలయం, దక్షిణమూర్తిస్వామి ఆలయం, నటరాజ స్వామివారి ఆలయం, కోటిలింగేశ్వరస్వామి ఆలయం, అగస్తీశ్వరస్వామిఆలయం, నవగ్రహాలయాలలో శైవాగమం ప్రకారం పూజలు నిర్వహిస్తుండగా ఆలయప్రాంగణంలోని లక్ష్మీ నారాయణస్వామి ఆలయం పాంచరాత్ర ఆగమానుసారం వేణుగోపాలస్వామిఆలయం, అభయహస్త ఆంజనేయస్వామి ఆలయాలలో వైఖానసఆగమం ప్రకారం పూజలు నిర్వహిస్తున్నారు.

# ఎస్వీయూలో పీహెచ్‌డీ అడ్మిషన్లు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ఫిజిక్స్ విభాగంలో పీహెచ్డీ అడ్మిషన్ల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. ఈ ప్రక్రియ 5 తేది వరకు కొనసాగునుంది. ఇందుకు సంబంధించి ఎంపిక చేసిన 50మంది విద్యార్థులను కౌన్సెలింగ్ కు పిలిచారు. వీరిలో 47మంది హాజరయ్యారు. వీరికి సంబంధించిన సర్టిఫికేట్‌లను పరిశీలించారు. ఈ ప్రక్రియను ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ దేవ ప్రసాద రాజు పర్యవేక్షించారు.



# 26 నుండి మార్చి 2వరకు తిరుమల శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ఫిబ్రవరి 26 నుండి మార్చి 02వ తేదీ వరకు జరుగనున్నాయి. రాత్రి 7 నుండి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు ఫిబ్రవరి 26న శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేస్తారు. రెండవ రోజు ఫిబ్రవరి 27న రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామి తెప్పలపై మూడుసార్లు విహరిస్తారు.మూడవరోజు ఫిబ్రవరి 28న శ్రీభూ సమేతంగా మలయప్పస్వామివారు మూడుసార్లు పుష్కరిణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. ఇదేవిధంగా శ్రీమలయప్పస్వామివారు నాలుగో రోజు మార్చి 01న ఐదుసార్లు, చివరి రోజు మార్చి 02వ తేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు.

**ఆర్జిత సేవలు రద్దు...** తెప్పోత్సవాల కారణంగా ఫిబ్రవరి 26, 27 తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, ఫిబ్రవరి 28న, మార్చి 01, 02వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

# నగరపాలక సంస్థ ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికకు 36 వినతులు : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికకు 36 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 26మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 10మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు



తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, ఆర్.సి.మునికృష్ణ కమిషనర్‌ను కోరారు. రాయల్‌నగర్ 7వ క్రాస్ వద్ద ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ ఉండడం వలన ట్రాఫిక్ ఇబ్బందిగా ఉందని, చంద్రశేఖర్ కాలనిలో డ్రైనేజి కాలువలు ఏర్పాటు చేయాలని, లక్ష్మీపురం కూడలి మూసివేయడం వలన ఇబ్బందిగా ఉండి పరిష్కరించాలని, కొరమీనుగుంట లో ఏర్పాటు చేయనున్నారు సెల్‌టవర్ నిలుపుదల చేయాలని, టి.నగర్‌లో కాలువలు శుభ్రం చేసి, దోమలు రాకుండా చర్యలు చేపట్టాలని, ఎస్.కె.డి.నగర్‌లోని మునిసిపల్ స్కూల్ వద్ద శితిలావస్థలో ఉన్న చెట్టును తొలగిం చాలని, గ్రీనపార్క్ అపార్ట్మెంట్ వెనుక పాడయి పోయిన కాలువలు మరమ్మతులు చేయాలని, నెహ్రూ నగర్‌లో అంబులెన్సు వచ్చేందుకు ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని, ఆర్డీవో కార్యాలయం ఎదురుగా ఆక్రమణకు గురైన రోడ్డును కాపాడాలని, ఎస్.ఎల్.వి నగర్లో తెలుగుగంగా నరు సరఫరా చేయాలని, సంజయ్ గాంధీ కాలని, సాయి విష్ణు లే ఔట్‌లో అక్రమ నిర్మాణలను అరికట్టాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్,డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డిఈలు, ఏసీపీలు, శానిటరీ సూపర్ వైజర్లు ఉన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116